# ఓ అసమర్థుడి అంతిమయాత్ర

- లక్ష్మీ భారతీ రెడ్డి



అందరిలా బతకాలి, పెళ్ళి చేసుకుని భార్యా పిల్లలతో సుఖంగా గడపాలి అన్న నా కోరిక అందని ద్రాక్ష వెక్కిరింపైంది.

అమ్మా నాన్నలు కాలం చేసాక అసలు కష్టాలు నేను ఆహ్వానించకనే నన్ను ఆవరించాయి. అనేక విధాలుగా ఏడ్పిస్తూ అక్కున చేర్చుకుని ప్రతిరోజూ గ్రుక్కెడు కన్నీళ్ళు తాగించాయి.

జన్మదాతలు జన్మలు చాలించాక ఉన్న పూరిల్లు అప్పులవాళ్ళులాగేసుకోవడంతో ఈ మనిషి రోడ్డున పడ్డాడు.

ఊరి చివరపాడు బడ్డ సత్రంలో నామ'కాం'. ఆ పక్కనే ఉన్న బోరింగ్ నీటితో స్నానం, బట్టలుతుక్కోవటం. చింకి చాపపై ఈ చిన్ని శరీరం సేదదీరటం. దోమల దాడులతో నిద్రకై పోరాటం మనుషులకే కాదు,క్రిమికీటకాలకూ నేనంటే అలుసేమో?ఏమో?

పరిగెత్తలేక , బస్సెక్కలేక పోతున్నందుకు పిల్లలు, పెద్దలు అందరూ నవ్వేవారే !

ఎవర్నీ ఏమీ అనలేక నాలో నేనే మదన పడేవాణ్ని.

బస్సెక్కినా సీటు సంపాదించడం ఓ పెద్ద సమస్య! అదికాస్తా పూర్తియ్యాక మరుసటి స్టాపులో బస్సెక్కే కొందరు ఆకతాయిల వేధింపులు.

'రేయ్ లేవరా ? ' బెదిరిస్తూ అంటారు

' ఎందుకు?' బెరుగ్గా నా సమాధానం

'ఎందుకా.... సీటంత ఎత్తు లేవు, నీకు సీటు కావాలా ? లేవరా మరగుజ్జు నాయాలా?

నేనే అందుకు అంగీకరించక పోతే కోడిపిల్లను ఎత్తినట్లు నన్ను గాల్లోకి ఎత్తి అటు ఇటు ఊపుతూ

ఇంతవరకు ఉన్నోళ్ళు,లేనోళ్ళు, ఉండీ లేనోళ్ళు ఇలా మూడువర్గాల మనుషుల గురించి మాత్రమే అందరికీ తెలుసు. అయితే అందరికీ తెలీని మరోవర్గమూ ఉందన్న విషయం ఎందరికి తెలుసు ? అదే పొడుగు సమస్యతో అటు సమాజంలోను, ఇటు స్వజీవితంలోను అవహేళనలు, వేధింపులకు గురౌతున్న నాలుగోతరగతి వర్గం గురించి ? ఈ కోవకు చెందిన వాడినే నేను...ఓ అసమర్థుడ్ని !

నా వయస్సు నలభై అయిదు ఏళ్ళయినా ఎత్తు మాత్రం మూడంటె మూడడుగులే. ఇదే నా అంతిమయాత్రకు మూలం కూడా !

కుటుంబరావు ఇది నాపేరు. అయితే వాస్తవంలో మాత్రం నా పేరుకు, జీవితానికి ఏమాత్రం సంబంధం లేదు.

ఓ మూలకు విసిరేస్తారు.

ఈ తతంగమంతా చూస్తున్న తోటి ప్రయాణీకులు మానవత్వంలో స్పందించక పోగా పొట్ట చెక్కలయ్యేలా నవ్వడం.

మానవత్వం ఏమూల దాక్కుందో మరి ఎవరికి తెలుసని ?

నాకు ఏ చిన్న పనీ ఇచ్చేందుకు ఎవ్వరూ అంగీకరించటంలేదు. ఎంతో కష్టం మీద ఓ కాకా హోటల్లో పాత్రలు కడిగే పనిలో కుదిరాను పెద్ద పెద్ద గంగాళాలు, పాత్రలు శుభ్రం చేయడం నా తలకు మించిన పనే !

అయినా వాటిల్లోనే కూర్చుని కడిగేవాడిని నాలో నేనే కుమిలిపోతూ భగవంతుడా ఏ జన్మలో చేసిన పాపమో నన్నిలా పుట్టించావు. ఇలా ప్రతి నిమిషము 'గగనంలా' గడుపు అని క్రూరంగా శాపించడం కంటె పుట్టీ పుట్టకముందే ఎందుకు తీసుకుపోలేదు?' అనుకుంటూ

రోడ్లవెంట స్వేచ్ఛగా తిరగాలంటే భయం

చుట్టూ పొంచివున్న పులుల మధ్య బేలగా తిరిగే లేడి కూనలా భీతితో పయనం.

నా దారిలో నేను వెలుతుంటే కొందరు తలపై మొట్టికాయలేసి, తోసి పరుగెడుతారు. వారితో పాటు పరిగెత్తి ప్రశ్నించలేను నిలదీయలేను.

కొట్టిన వారిని కొట్టలేను తిట్టినవాళ్ళను తిట్టనూలేను అది నా అసమర్థత !

ఈ మధ్య హోటల్లో పనిచేయించుకోవడం తప్ప జీతాలు సరిగా ఇవ్వడం లేదు గట్టిగా అడిగితే నా మోకాలంత ఎత్తు లేవు అంత గట్టిగా అడుగుతావురా పొట్టోడా అంటూ అజానుబాహు డయిన యజమాని గరిటెతో నాలుగు పీకడం మొదలెట్టాడు.

విషాదం తప్ప ఓ ఆనందానికి అనుభవానికి నోచుకోని తూర్పు-పడమరల బ్రతుకు

ఏడుద్దామంటే ఏడుపు, నవ్వుదామంటే నవ్వు రెండూ రాక ఉక్కిరి బిక్కిరి చేస్తూనయవంచన చేస్తున్నాయి.

ఈ దేశంలో వికలాంగులకు, వెనుకబడిన తరగతుల వారికి ఇళ్ళు, సాగుభూములు, రిజర్వేషన్లు, ఇలా ఎన్నోరకాల ఇతర వసతులు కల్పిస్తోంది మన ప్రభుత్వం

అయిదేళ్ళ క్రితం అప్పటి ప్రభుత్వం మరగుజ్జులు వికలాంగులు కారని చట్టం తెచ్చింది. నా లాంటి వారి కష్టాలకు ఇష్టంగా ఆజ్యం పోసి, మా గుండెమంటల్తో చలికాచుకుంది!

ఏం మరుగుజ్జులు వికలాంగులు కారా? మా జీవితాల్ని చూడండి! ఒక కాలో, కన్నో, చెయ్యో, శరీరంలోని మరేభాగమో తక్కువైన వారు ఎంతగా బాధ వడ్తారో, ఎన్ని అన్తవ్యస్థ అవస్థలకు గురౌతారో.....: అలాగే శరీరంలో అన్ని అవయువాలున్నా, ఏ ఒక్క అవయువమూ పరిపూర్ణంగా లేని నాలాంటి వారూ అంతకంటే ఎక్కువ బాధలూ పడ్తున్నారు.

మరుగుజ్జులనూ వికలాంగుల కేటగిరిలో చేరిస్తే నాలాంటి వారికి ఎంతో స్వావలంబన చేకూర్చినట్లు అవుతుంది.

ఇది నా విన్నపం!

ఇది అమలు అవుతుందో లేదో ఈ పుణ్యం ఏ ప్రభుత్వం మూటకట్టుకుంటుందో నేను చూడలేను. ఎందుకంటే మరికొన్ని క్షణాల్లో నేనో విధివంచితుడ్ని కాబోతున్నాను కనుక నేను మరణించాక ఆరుగంటల్లోపు నా కళ్ళను తొలగించి ఏ అంధుడికైనా అమర్చగలరని నా చివరి కోరిక !

ఈ దేశంలో కార్నియా లోపంతో అంధత్వంతో బాధపడుతున్న దాదాపుగా లక్షా ఇరవైవేలు పైచిలుకుజీవుల్లో ఒక్కరైనా నే మూసిన కళ్ళతో, తిరిగి వారు కళ్ళు తెరుస్తూ వెలుగును, లోకాన్ని ధైర్యంగా చూడగలరు. అందమైన కొత్త బంగారులోకానికి వెళ్ళగలరు. నా ఈ చివరి కోర్కెను తీర్చగలిగితే బతుకున్నన్నాళ్ళు నేను అనుభవించని ఆనందాన్ని, మరణం తర్వాతైనా నేను సాధించిన ఏకైక ఆనందంగా భావిస్తాను నా మరణం మరొకరికి ఉపయోగపడినందుకు సంతోషిస్తాను.

ఇట్లు
జీవితానికి భయపడి పారిపోతున్న
ఓ అసమర్థుడు.

★